జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 21 జూన్ 2026
పేజీలు : 8

# ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుంటూ సమర్థ వంతమైన పోలీసింగ్ అందించాలి



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆర్థిక నేరాల నియంత్రణకు రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేయాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలి

హెచ్ ఆర్ ఎం ఎస్ ఎప్పటిక ప్పుడు నవీకరణ, సిడిఓ, బ్లూకోర్ట్, పిటిషన్ పిటిషన్ మేనే జ్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారిం చాలి

వార్షిక తనిఖీ లలో భాగంగా ఆదిలాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

# నేరడిగొండలో గులాబీ దండు గర్జన కేటీఆర్ కు బ్రహ్మరథం పట్టిన జనం



బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) శనివారం జరిపిన పర్యటన అట్టహాసంగా సాగింది. నియోజకవర్గానికి విచ్చేసిన కేటీఆర్‌కు నేరడిగొండ టోల్‌గేట్ వద్ద స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేతృత్వంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కేటీఆర్ మొదటగా ఇచ్చోడ మండలం పొన్న గ్రామానికి వెళ్లారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న స్థానిక రైతు పాండురంగ ఉదంతంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



# పంటలు కొనుగోలు చేయకుంటే కాళ్ళు పెట్టుకోకండి, కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి



కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ నిలతీయండి కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు

రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలే

రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి మళ్లీ కేసీఆర్ వస్తాడు ఒక్కొక్క రైతన్నను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాడు

కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తమైంది సంక్షోభంలో కురుకుపోయింది ఆత్మ స్థైర్యంతో ఉండండి

ప్రాణాలు తీసుకుని కుటుంబా లను అనాధలు చేయవద్దు 2 సంవత్సరాల తర్వాత మేము మీకు అండగా ఉంటాం

# నేరడిగొండలో గులాబీ దండు గర్జన కేటీఆర్ కు బ్రహ్మరథం పట్టిన జనం






**నేరడిగొండ, జూన్ 20 (ప్రజా జ్యోతి):** బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) శనివారం జరిపిన పర్యటన అట్టహాసంగా సాగింది. నియోజకవర్గానికి విచ్చేసిన కేటీఆర్‌కు నేరడిగొండ టోల్‌గేట్ వద్ద స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేతృత్వంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కేటీఆర్ మొదటగా ఇచ్చోడ మండలం పొన్న గ్రామానికి వెళ్లారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న స్థానిక రైతు పాండురంగ ఉదంతంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నేరడిగొండ మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సభకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. "రైతులు పండించిన పంటను కొనుగోలు చేయబోమని సీఎం అనడం విడ్డూరంగా ఉంది. హక్కుల కోసం కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవడం కాదు.. కాలర్ పట్టుకుని అడగాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతుల తరపున పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలతో పాటు బోథ్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచు లు, బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఆదర్శ పాఠశాలగా నిలిచిన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్



**ఖానాపూర్ జూన్ 20( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ మస్కాపూర్ పాఠశాల రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా విజయాలతో నిలిచింది హైదరాబాద్‌లో నిర్వహించిన స్టేట్ లైవ్ కార్యక్రమంలో మాస్కాపూర్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 2026 సంవత్సరంలో నిర్వహించిన ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో పాఠశాలకు చెందిన 26 మంది విద్యార్థులు ఎంపికై రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా టీవీస్ ఏటి సంస్థ ప్రత్యేకంగా ఆహ్వానించింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఎన్ ఎమ్ఎమ్ ఎస్ గైడ్ బోధకులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ, 2018 నుండి 2026 వరకు మొత్తం 145 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల విద్య ప్రగతికి నిదర్శనమని తెలిపారు. పాఠశాలలో అమలు చేస్తున్న ప్రత్యేక బోధన, క్రమశిక్షణ, నాణ్యమైన విద్య కారణంగా మాస్కాపూర్ చుట్టుపక్కల ఉన్న సుమారు 12 గ్రామాల నుండి విద్యార్థులు ఈ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం చేస్తున్నారని పేర్కొన్నారు.పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు ఐఐటి బాసరలో, 6 మంది విద్యార్థులు మేధా ట్రస్ట్‌లో, 32 మంది విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత విద్యకు, 26 మంది విద్యార్థులు సి ఓ ఈ కళాశాలల్లో ప్రవేశాలు పొందారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 830 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, 2026 ఎస్ఎస్సి పరీక్షల్లో 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించారని జాడి శ్రీనివాస్ వెల్లడించారు.అలాగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర పోటీలలో రాష్ట్ర స్థాయిలో పలు పతకాలు సాధించడం ద్వారా పాఠశాల అన్ని రంగాలలో విశిష్ట అభివృద్ధి సాధించిందన్నారు. ఈ విజయాలను గుర్తిస్తూ 2026 సంవత్సరానికి ఉత్తమ పాఠశాలగా ఎంపికై ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. పరీక్ష ప్రాముఖ్యతను వివరిస్తూ జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్, గణితం, సైన్స్ సామాజిక శాస్త్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందజేస్తుందని, ఇది ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు.ఇతర పోటీ పరీక్షల్లో రాణించేందుకు బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. పాఠశాల అభివృద్ధిలో మాస్కాపూర్ గ్రామ ప్రజల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ వీడీసి సభ్యులు మల్లేష్, బిక్కునూరి రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరడిగొండ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్‌వో



**నేరడిగొండ జూన్ 20 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఉట్నూర్ ఐటీడీఏ అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సద్దాం, హెచ్ఈఓ పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, స్వర్ణలత మరియు పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజు రాలో పట్టుబడ్డ 40ట్రిప్పుల ఇసుక 22న వేలం పాట తాసిల్దార్ సుజాత రెడ్డివెల్లడి

**ఖానాపూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో ఇటీవల పట్టుబడ్డ ఇసుకను ఈనెల 22న వేలం వేస్తున్నట్లు తాసిల్దార్ సుజాత రెడ్డి ప్రకటనలో తెలిపారు వేలంలో పాల్గొనే వ్యక్తులు 5వెల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు రాజుర గ్రామంలో పట్టబడ్డ చోటనే ఇసుక దంపును ఏర్పాటు చేశామని అక్కడనే వేలం జరుగుతుందన్నారు జిపిఓ సాయిదా, గిర్దవర్ నగేష్ ఆధ్వర్యంలో ఇసుక పట్టుకోవడం జరిగిందన్నారు వేలంపాట రాజురా గ్రామంలోని మార్కండేయ ఆలయంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించబడుతుందని తహసీల్దార్ వివరించారు పూర్తి వివరాలకు జిపిఓ సెల్ నెంబర్ 756919 7656 ఫోన్ నెంబర్కు సంప్రదించాలన్నారు వేలంలో ఎక్కువ డబ్బులు తీసుకున్న వారికి ఇసుక అధీనం చేసి టెండర్ రాని వ్యక్తులకు డిపాజిట్ చేసిన 5వేలు తిరిగి ఇవ్వబడుతుంది అన్నారు ఆసక్తి గల వ్యక్తులు ఇసుక వేలపాటలో పాల్గొనాలని సుజాత రెడ్డి తెలిపారు

# పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## హెచ్ఎం మధుసూదన్ రెడ్డి



**నేరడిగొండ జూన్ 20 (ప్రజాజ్యోతి):** కుమారి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను మొదటి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ( పి టి ఏం ) శనివారం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఉమ్మడి కృషితోనే ఇది సాధ్యమైందని, అదే పట్టుదలతో ఈ విద్యా సంవత్సరం (2026–27)లో కూడా వంద శాతం ఉత్తీర్ణత ఫలితాలను పునరావృతం చేస్తామని వారు దృఢ నిశ్చయం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల నూతన నమోదు (అడ్మిషన్లు), క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావడం, మరియు ప్రభుత్వం అందించిన నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర కీలక అంశాల గురించి తల్లిదండ్రులకు సవివరంగా తెలియజేశారు. డిజిటల్ విద్యలో భాగంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే 'ఖాన్ అకాడమీ' కోర్సుల ప్రాధాన్యతను, వాటి ద్వారా లభించే విద్యా ప్రయోజనాలను ఈ సందర్భంగా వివరించారు. గత ఏడాది జాతీయ ఆదాయ పరిమితి ఆధారిత మెరిట్ స్కాలర్‌షిప్ ( ఎన్ ఎం .ఎం.ఎస్ ) పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని పి. నితీష ను ఈ పీటీఎమ్ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నితీష సాధించిన విజయం మిగతా విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీసీ ఛైర్మన్ కీర్తి, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సాధికారత, యువత కు నైపుణ్యాభివృద్ధి

**మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)**జిల్లాలో మహిళా సాధికారత, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో మహిళా సాధికార తను పెంపొందించడం లక్ష్యం గా నిర్వహిస్తున్న నూతన 'ఎం ప్లాయబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్' కార్యక్రమం, 'నషా ముక్త్ భారత్ అభియాన్' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహి ళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ఎంప్లా యబిలిటీ స్కిల్స్ శిక్షణ కార్య క్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే మత్తు పదార్థాల వినియోగ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కి ల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వ ర్యంలో జిల్లాలోని యువతుల కోసం ప్రత్యేకంగా ఉచిత 'ఎం ప్లాయబిలిటీ స్కిల్స్' శిక్షణ కా ర్యక్రమం నిర్వహిస్తున్నట్లు తె లిపారు. మహిళల్లో నైపుణ్యా భివృద్ధి, ఆర్థిక స్వావలంబన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. 2023, 2024, 2025, 2026 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసి న 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల యువతులు ఈ శిక్షణకు అర్హులని తెలిపా రు. శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సాఫ్ట్ స్కిల్స్, ఫ్రంట్ ఎండ్ డెవలప్ మెంట్, ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఫండమెంటల్స్ వంటి అంశాలపై 45 రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ తరగతులు 2026 జూన్ 29 నుంచి స్థానిక టీటీడీసీ (ఋజజ), డీఆర్డీఏ ట్రై నింగ్ సెంటర్‌లో ప్రారంభమవు తాయని తెలిపారు. దరఖాస్తు ల స్వీకరణకు చివరి తేదీ జూ న్ 26, అర్హులైన యువతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వి వరాల కోసం 95027 8643 80 నంబర్‌ను సంప్రదించవ చ్చని, క్యూఆర్ కోడ్ ద్వారా రి జిస్ట్రేషన్ సౌకర్యం కల్పించా మని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, ఈగల్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్, విక సిత్ భారత్ కి పహచాన్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కా ర్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, విద్యా ర్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం, సమాజంలో మాదకద్ర వ్యాల వినియోగాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారు లేదా సహాయం అవసరమైన వారు 144 46 టోల్ ఫ్రీ నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే క్యూఆర్ కోడ్ ద్వారా మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ స్వీక రించడం, "నషా ముక్త్ మిత్ర"గా నమోదు చేసుకోవడం ద్వారా ఈ ఉద్యమంలో భాగ స్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజమే అభి వృద్ధి చెందిన భారత నిర్మాణా నికి పునాది అని పేర్కొంటూ, యువత, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ జగదీశ్వర్ రావు, డీ డబ్ల్యూఓ మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవం..



**కుంటాల జూన్ 20 ( ప్రజాజ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన ముందస్తు ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా కల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విట్టల్ గ్రామ సర్పంచ్ పెంట దశరథ్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు… ఈ విద్యాసంవత్సరం ప్రారంభోత్సవ వేడుకలో గ్రామమాజీ సర్పంచులు.. చిన్నారెడ్డి , రమణ గౌడ్ గారు, పద్మ బాయి లక్ష్మణ్ పటేల్ డైరెక్టర్ పసుల లక్ష్మీ పురుషోత్తం తోందురు రజినీకాంత్, .దత్తు, ప్రజా ప్రతినిధులు ..స్థానిక వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ పెంటావర్ దశరథ్ మాట్లాడుతూ… బాల్య దశలోనే పిల్లలకు మంచి పునాది పడాలని, ఈ ప్రీ-ప్రైమరీ స్కూల్ ద్వారా ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్య అందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి మంచి విద్యావకాశాలు రావడం సంతోషకరమని, గ్రామస్థులందరూ తమ పిల్లలను చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని, కొత్తగా చేరిన చిన్నారులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల గౌడ సంఘ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి)**లక్ష్మణ చాంద మండల గౌడ సంఘం శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గున్నాల అంజా గౌడ్, మేడి నారా గౌడ్, అధ్యక్షులుగా దమ్మగౌని రమణ గౌడ్, (న్యాయవాది) ఉపాధ్యక్షులుగా కోరుకొప్పుల సాయికుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా జాజిరి శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి గా అమర గోని రంజిత్ గౌడ్, సలహాదారులుగా పడారి రాజేశ్వర్గౌడ్, సేరాల రవీందర్ గౌడ్ , కోరు కోప్పుల వేణుగోపాల్ గౌడ్, గంగాధర్ గౌడ్, ఎల్లమ్మ ఆలయ కోశాధికారిగా సేరాల రవీందర్ గౌడ్ ఎన్నికైనట్లు గౌడ సంఘ సభ్యులు తెలిపారు.

## లింబా(కే) క్లస్టర్ పాలనదికరిగా బాధ్యతలు చేపట్టిన సాగర్

**తహసీల్దార్ ఆడే కమల్ సింగ్:-**



**కుంటాల జూన్ 20 (ప్రజాజ్యో తి)** కుంటాల మండలంలోని వెంకూర్, విట్టాపూర్, లింబా (కే), లింబా ( బీ)పెంచికల్ పాడ్, రెవెన్యూ గ్రామాలకు సంబంధించి, గ్రామ పాలనధికారి, సిబ్బంది లేకపోవడం తో ఆయా గ్రామాల ప్రజలకు సేవలు అందించడానికి కుంటాల తహసీల్దార్ ఆడే కమల్ సింగ్, తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సాగర్‌ను లింబా(కే) క్లస్టర్ పాలనదికరిగా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసినట్టు తహసీల్దార్ పేర్కొన్నారు

# అధికార దాహంతోనే ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి

**నేరడిగొండ జూన్ 20 (ప్రజాజ్యోతి):**అధికార దాహంతో ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలపై బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో తెలంగాణను, ముఖ్యంగా బోథ్ నియోజకవర్గాన్ని వెనుకబాటుత నానికి గురిచేసిన శక్తులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నాయని ధ్వజమెత్తారు. ప్రజల సంక్షేమం, నిరుద్యోగుల భవిష్యత్తే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేయని ఉద్యోగాల భర్తీని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందించి రికార్డు సృష్టించిందని బద్దం పోత రెడ్డి గుర్తు చేశారు. వేలాది ఉపాధ్యాయ (డీఎస్సీ) పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, విద్యా వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. లీకుల్లేని, మోసాల్లేని పారదర్శక పరీక్షల నిర్వహణే కాంగ్రెస్ ప్రభుత్వ బలమని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పోత రెడ్డి కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో కోట్లాది రూపాయల ఆర్థిక



భారాన్ని తగ్గించాం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతున్నాం.మహిళల కష్టాలను గుర్తిస్తూ, ఆర్థిక భారం తగ్గించడానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్. సొంత ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తూ, చేయూత పింఛన్లతో అండగా నిలుస్తున్నాం.బోథ్ నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీ, తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు.

# ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుంటూ సమర్థ వంతమైన పోలీసింగ్ అందించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆర్థిక నేరాల నియంత్రణకు రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేయాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలి

హెచ్ ఆర్ ఎం ఎస్ ఎప్పటిక ప్పుడు నవీకరణ, సిడిఓ, బ్లూకోర్ట్, పిటిషన్ పిటిషన్ మేనే జ్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారిం చాలి

వార్షిక తనిఖీ లలో భాగంగా ఆదిలాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)** పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుం టూ సమర్థ వంతమైన పోలీస్ సింగ్ అందించాలని జిల్లా ఎస్ పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. శనివారం వార్షిక తని ఖీల్లో భా గంగా జిల్లా ఎస్పీ అ ఖిల్ మ హాజన్ ఐపీఎస్ ఆదిలాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీఎస్పీ ఎ ల్. జీవన్ రెడ్డి జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. సి బ్బంది చే గౌరవవందనాన్ని స్వీకరించి, కార్యాలయ ఆవరణ, వివిధ విభాగాలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు, నేరాల వివరాలను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలిం చారు. ప్రతి ఫిర్యాదును వెం టనే నమోదు చేసి సంబంధిత అధికారుల ద్వారా సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించినప్పుడే పోలీసు శాఖ పై విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. అదేవి ధంగా ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కే సుల దర్యాప్తు పురోగ తిని సమీక్షించి, కేసుల విచారణను నాణ్యతతో పూర్తి చేసి నిర్దేశిత గడువులోపు చార్జి షీట్లు దాఖలు చేయాలని అధి కారులను ఆదేశించారు. హెచ్ ఆర్ ఎం ఎస్ ఎప్పటికప్పుడు నవీకరణ, సిడిఓ, బ్లూ కోర్ట్, పిటిషన్ పిటి షన్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో స త్సంబంధాలు పెంపొందించు కోవాలని, బీట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, పట్టణ గ్రామ స్థాయిలో సమాచార సేకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను చైతన్య పరుస్తూ నేరాల నియంత్రణకు



సాంకేతిక ప రిజ్ఞానాన్ని వినియోగించుకో వాలని పేర్కొన్నారు. రాత్రి వే ళల్లో అదనపు పెట్రోలింగ్ వా హనాలతో గస్తీ నిర్వహిస్తూ ఆ ర్థిక నేరాలు, చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యాలయంలో 5 ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ రికార్డుల నిర్వహణను క్రమబద్ధీకరించాలని, ఎటువంటి పెండెన్సీలు లేకుండా పనితీరును మె రుగుపరచాలని సూచించా రు. సిబ్బంది విధుల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, సీ ఐ లు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, జి. శ్రావణ్, జె. ఫణిధర్, డి. గురుస్వామి, బి.డి ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, డీఎస్పీ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ లో అధ్యాపక కొలువులు

ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు:-



**కుంటాల జూన్ 20 (ప్రజాజ్యోతి)** కుంటాల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో వివిధ సబ్జెక్టులలో గంటల ప్రాతిపదికన బోధించేందుకు అధ్యాపకుల నియమకానికి దరఖాస్తులు స్వీకరణ చేపట్టానున్నట్టు ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. (కామర్స్ పీజీటీ పోస్ట్ 1,)(హిందీ టీజీటీ 1,సైన్స్ టీజీటీ)పీజీటీ లు. 9వ తరగతి నుండి పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించె అర్హతలు ఉన్నావరు సంబదించిన సబ్జెక్టు లో పీజీ బీఈడి,.టీజీటీ లు 6 వ తరగతి నుండి 8 వ టీజీటీ హిందీ 8 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు బోధించవలసి అర్హతలు సంబందించిన సబ్జక్ట్ లో డిగ్రీ బీఈడి టెట్ తప్పనిసరి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో సాటిఫికెట్ సమర్పించాలని సూచించారు. 24 వ తేదిన డెమో కు హాజరు కావాలి ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 18200 వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9666663309 సంప్రదించాలని పేర్కొన్నారు

## ఖానాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

439 రాజీమార్గ కేసులు పరిష్కారం



**ఖానాపూర్, జూన్ 20( ప్రజా జ్యోతి )** జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గమే రాజమార్గం లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖానాపూర్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కమ్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి బి.సి. నిఖిత అధ్యక్షత జరగగా ఇప్పటికీ 439 కేసులు పరిష్కారం అయినట్లు ఇందులో బ్యాంకు కేసు పరిష్కారమైన సందర్భంగా అవార్డు కాపీని కక్షిధారకు అందజేశారు ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, ఎం.సి., డి.వి.సి., పి.ఎల్.సి. బ్యాంకు సంబంధిత పలు కేసులను పరస్పర రాజీ ద్వారా కె సులు పరిష్కరమైనట్లు ఎం ఎల్ ఎస్ ఖానాపూర్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ అడ్వకేట్ బెంచ్ సభ్యులు ఎస్.కె. షబ్బీర్ పాషా, జి. నరేంద్రనాథ్, ఎం.ఎల్. ఎస్.సి. ఖానాపూర్‌కు చెందిన సి.హెచ్. చంద్రకాంత్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీమతి బి.సి నిఖిత మాట్లాడుతూ, కేసులు ఉన్న కక్షిదారులు జాతీయలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని త్వరితగతిన,ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయం పొందాలని సూచించారు. “రాజీ మార్గమే రాజ మార్గం” అని పేర్కొంటూ, వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదిక అని దీన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసుల నుండి విముక్తులు కావాలని జడ్జి బీసీ నికిత కోరారు

## ప్రైవేటు బడికి పంపవద్దని బోరిగాం తాండ గ్రామస్తుల తీర్మానం



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండలం లోని బోరిగాం తండా గ్రామస్తులు ప్రైవేటు బడికి పిల్లల్ని పంపవద్దని శనివారం రోజున ఏకగ్రీవ తీర్మానం చేశారు .ప్రైవేట్ బడి బస్సును ఊరిలోకి రానీయవద్దని తీర్మానించారు. బోర్గాం తాండ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకే పిల్లలందరినీ పంపించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ ముక్తకంఠం తో తీర్మానించారు .ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ, గ్రామ ఉపసర్పంచ్ వసంతరావు, తాండ నాయకులు రాథోడ్ సంతోష్ నాయక్ , ప్రేమ్ దాస్, భానుచందర్ భాస్కర్ నాయక్ ,నరేందర్, రామ్ చందర్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ,గ్రామ యువకులు, డ్వాక్రా మహిళలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ ,ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## కరుణించు వాన దేవుడా ఓ రైతు ఆవేదన



**దిలావర్ పూర్ జూన్ 20 ,( ప్రజాజ్యోతి ).**వర్షాలు ఆలస్యం కావడంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాతల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ సహా పలు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాకపోవ డంతో విత్తనాలు మొలకెత్తక, వరి నార్లు ఎండిపోతుండటంతో రైతులు ఆకాశం వైపు దీనంగా ఎదురుచూస్తున్నారు.అందని తొలకరి రుతుపవ నాలు విస్తరించినప్పటికీ, ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. దీనివల్ల విత్తనాలు వేయడాని కిరైతులు వెనకాడుతున్నారు. మాడిపోతున్న నార్లు ఎండల తీవ్రత పెరగడంతో వరి నార్లు ఎదగక మాడిపోతున్నాయి. సమయం దాటిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పెరిగిన పెట్టుబడులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు పెరిగాయి. వర్షం లేక విత్తనాలు మొలకెత్తకపోతే మళ్లీ కొనుగోలు చేసి వేయాల్సి వస్తుందని అప్పుల భారం గురించి అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

## నిజాయితీ చాటుకున్న బాసర ఆలయ సిబ్బంది



**బాసర జూన్ 20 (ప్రజా జ్యోతి)** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఎస్ఎంఆర్ సిబ్బంది బలగం రాజు, నాగమణి నిజాయితీని చాటుకున్నారు. మొదటి పుష్కరఘాట్ వద్ద ఓ భక్తురాలు సుమారు రూ.19 వేల విలువైన మొబైల్ ఫోన్‌ను మర్చిపోయి రైల్వే స్టేషన్ వరకు వెళ్లిపోయింది. మొబైల్‌కు కాల్ రావడంతో విధుల్లో ఉన్న సిబ్బంది స్పందించి ఫోన్‌ను భద్రపరిచారు. అనంతరం భక్తురాలిని సంప్రదించి ఆమెకు మొబైల్‌ను తిరిగి అప్పగించారు. సిబ్బంది నిజాయితీపై భక్తురాలు సిబ్బందిని అభినందించింది.

# పంటలు కొనుగోలు చేయకుంటే కాళ్ళు పెట్టుకోకండి, కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి

**కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ నిలతీయండి కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు**

**రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలే**

**రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి మళ్లీ కేసీఆర్ వస్తాడు ఒక్కొక్క రైతన్నను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాడు**

**కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తమైంది సంక్షోభంలో కురుకుపోయింది ఆత్మ స్థైర్యంతో ఉండండి**

**ప్రాణాలు తీసుకుని కుటుంబా లను అనాథలు చేయవద్దు 2 సంవత్సరాల తర్వాత మేము మీకు అండగా ఉంటాం**

**అప్పటిదాకా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకి స్తూనే ఉంటాం పోరాడుతూనే ఉంటాం**

**బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు పాండురంగ కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం**

**లో జొన్న పంట కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న పాండురంగ కు టుంబాన్ని పరామర్శించిన కే టీఆర్**

**పాండురంగ కుటుంబానికి 25 లక్షల తక్షణ ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి పాండురంగ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయకుంటే కాంగ్రెస్ నేతల కాళ్లు పట్టుకోకండి కాలర్ పట్టుకోండి నాయకులను ఎక్కడికక్కడ నిలదీయండి కానీ ఆత్మ ధైర్యం ఏ మాత్రం కోల్పోవద్దని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ధైర్యం చెప్పారు. తాను పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పాండు రంగ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించారు. పాండురంగ కుటుంబానికి అండగా ఉంటామని అన్ని రకాలుగా ఆదుకుంటామని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అన్ని ఇప్పించే విధంగా పోరాడుతా మని అన్నారు ఈ సందర్భంగా మూడు లక్షల రూపాయలు రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూఆత్మహత్య చేసుకున్న రైతన్న పాండురంగ ప్రభుత్వం ప్రక టించిన కనీస మద్దతు ధర రూ. 3,720 వస్తుందని ఆశించి నెల రోజుల పాటు మార్కెట్ యార్డ్‌లోనే జొన్నల కుప్ప వద్ద ఆయన పడిగాపులు కాశారని, కానీ ఆఖరికి క్వింటాల్ కు రూ. 50 లంచం అడిగే దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయి ఆఖరికి తన పంట కుప్ప పైనే పాండురంగ విషం తాగి చనిపోవడం రాష్ట్ర వ్యవసాయ దుస్థితికి అద్దం పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 500 బోనస్ ఇవ్వకపోగా, ప్రైవేటు మార్కెట్లో రూ. 2,000 కే అ మ్ముకునే దయనీయ పరిస్థితి ని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని కేటీ ఆర్ విమర్శించారు. పాండురంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూ పాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరు మున్నీ రుగా విలపించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిందని, కనీసం రైతు బీమా ప్రీమియం కూడా కట్టకపోవడం వల్ల దాదాపు 7 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాండు రంగ బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దే శంతో బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశామని తెలిపిన కేటీ ఆర్, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆకుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరి హారం) చెల్లించి తీరాలని డిమాండ్ చేశారు. అలాగే చదు వుకుంటున్న ఆయన ముగ్గురు పిల్లల బాధ్యతను ప్రభు త్వమే తీసుకుని, వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేశారు.రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకుని తమ కుటుంబాలను అనాథలను చేయవద్దని, ధైర్యంగా పోరాడాలని కేటీఆర్ రాష్ట్ర రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పంటలు కొనకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, వాళ్ళ కాలర్ పట్టుకుని నిలదీయాలని, రో డ్డెక్కకుండా కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు కూర్చొని తమ హక్కుల కోసం ప్రశ్నించాలని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రెండేళ్లలో మ ళ్ళీ కేసీఆర్ వస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలతో రైతుల ఉసురు తీసుకుంటున్న ఈ మరణాలు ఆత్మహత్యలు కావని, ఇవి ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన ప్రభుత్వ హత్యలేనని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీ ఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పా డి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజ య్, పార్టీ నాయకులు జాన్స న్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే జీ వన్ రెడ్డి. మాజీ ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయ మానంగా గోమాతకు హారతి

**బాసర జూన్ 20 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ వేద భారతి పీఠంలో ప్రతి శనివారం నిర్వహించే గో హారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రుద్ర హోమం రుద్రాభిషేకలు నిర్వహించి గోహారతి కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భారతదేశానికి వ్యవసాయం వెన్నుముక అవ్వవసాయానికి గోవులు ఆధారం ఆగోవులను పూజించుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని స్వామీజీ తెలియ జేశారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నారు



## లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)**కోర్టుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయలోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వ హించి జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు సివిల్, క్రిమినల్ కేసులను ఇరుపక్షాల రాజీమార్గం ద్వారా విజయవంతంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమైతే కక్షిదారులకు కోర్టు ఫీజును తిరిగి ఇస్తామని వెల్లడించారు. ఎలాంటి ఖర్చు లేకుండా, ఇరుపక్షాలకు న్యాయం జరిగే ఈ సువర్ణ అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగ కుండా, సమయం, డబ్బు వృథా కాకుండా చూసుకోవ డానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదికని కొనియా డారు. కక్షిదారులు పాత పగ లను వీడి, పరస్పర అంగీకా రంతో కేసులను ముగించు కుని ప్రశాంత జీవనాన్ని గడ పాలని సూచించారు. అనం తరం జిల్లా న్యాయమూర్తి, క లెక్టర్, ఎస్పీలు సైబర్ క్రైమ్ బాధితునికి లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీని, భూసేకరణ లబ్ధిదారులకు 65,33,437/- విలువ గల రూపాయల చె క్కును అందజేశారు. ఈ జా తీయ లోక్ అదాలత్ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు నగేష్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, పాల్గొన్నారు.

## అన్నా గ్రామీణ బ్యాంక్ రీజిన ల్ మేనేజర్ గా అప్పారావు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20( ప్రజా జ్యోతి)** నూతనంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏ.అప్పారావు శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాద పూర్వ ఆకంగా కలిసి పూల మొక్క లు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎంబి అరుణ్ కు మార్, ఎస్ఎంఓ రవి కుమార్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల నోటి నుండి వినబడే ఒకే నినాదం

**జైశ్రీరామ్ జై హనుమాన్**



**దిలావర్ పూర్ , జూన్ 20 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద హనుమాన్ టెంపుల్ ఆధ్వర్యంలో పిల్ల లకు హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనివల్ల పిల్లలలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ధైర్యం పెరుగుతా యని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం స్నానం చేసి, దేవుని ముందు దీపం వెలిగించి, భక్తితో చదవడం నేర్పించాలి. పిల్లల పూజా విధానం తయారీ ఉదయం స్నానం చేసి లేదా సాయంత్రం కాళ్ళు, చేతులు కడుక్కొని పీఠంపై కూర్చో ని హనుమాన్ చాలీసా ను చదవాలని వారు తెలిపారు. చిన్నారులు తేలికగా అర్థం చేసుకోవ డానికి వీలుగా, ముందుగా చిన్న శ్లోకాలు ఆ తర్వాత నెమ్మదిగా హనుమాన్ చాలీసాను స్పష్టంగా చదివించా అనే ఉద్దేశంతో ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తారు అనంతరం చాలీసా పూర్తయిన తర్వాత హనుమంతునికి నమస్కరించి, ప్రసాదం సమర్పిస్తారు.

## యోగా భారత దేశ సనాతన సాంస్కృతిక వారసత్వ సంపద

**సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్**





**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**యోగా భారతదేశ సనాతన సాంస్కృతిక వారసత్వ సంపద అని, మన శరీరాన్ని, మనసును, ఆత్మను ఏకం చేసే ఏకైక సాధనమని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు, గనుల శాఖామంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన "వన్ డే కౌంట్‌డౌన్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానమని అన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## గ్రామాలను సందర్శించిన డిఎల్పిఓ లింగయ్య



**ఖానాపూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** నిర్మల్ డివిజనల్ పంచాయతీ అధికారి లింగయ్య ఖానాపూర్ మండలంలోని కొలంగూడా ఎర్వ చింతల్ బీర్ నంది గ్రామ పంచాయతీలోని గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నర్సరీ గ్రామపంచాయతీ రికార్డులను సమస్యలపై సూచనలు చేశారు అనంతరం బీర్నంది హై స్కూల్ పరిశీలించారు ఈ కార్యక్రమం లో ఎంపీఓ రత్నాకర్ రావు హై స్కూల్ హెచ్ఎం జి ఎల్ వి ప్రసాద్ స్కూల్ అసిస్టెంట్ ప్రకాష్ గ్రామ కార్యదర్శి దేవేందర్ రెడ్డి మండల పరిషత్ సిబ్బంది మహేష్ ఆపరేటర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు లిపదోన్నతి పొందిన రత్నాకర్ కు సన్మానం అనంతరం ఖానాపూర్ మండల పంచాయతీ అధికారి ఎంపీడీవోగా పదోన్నతి పొందిన రత్నాకర్ రావును జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం లో సన్మానం జరిపి శుభాకాంక్షలు తెలిపారు

## బుడ్డోనికుంట పనులు పరిశీలించిన స్థానికులు



**ఖానాపూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)**ఖానాపూర్ పట్టణం శాంతి నగర్ కాలనీలో ఉన్నబొడ్డోని కుంట వద్ద జరుగుతున్న కుంట అభివృద్ధి పనులను పరిశీలించిన ఖానాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ కార్యక్రమంలో నల్ల రవీందర్ రెడ్డి పరిమి సురేష్ వేణుగోపాల్ మున్సిపాలిటీ ఎ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు అగ్నివీర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ



**ఖానాపూర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో అగ్ని విర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థుల శిక్షణ శిబిరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు అమందశంకర్ ప్రకటించారు ఈ సందర్భంగా ఉచిత గురుకుల నవోదయ సైనిక్ స్కూల్, మిల్ట్రీ స్కూల్ ప్రవేశ శిక్షణకు ఖానాపూర్ పట్టణంలోని గాంధీ నగర్ పాఠశాల నుండి ముగ్గురు సుభాష్ నగర్ పాఠశాల నుండి ముగ్గురు మొత్తం ఆరుగురు మందిపేద విద్యార్థులకు ఎంపిక అయినారని పూర్తిస్థాయిలో ఉచితంగా శిక్షణ కల్పిస్తామని అమంద శంకర్ తెలిపారు

# 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంపై సమీక్ష

### ప్రజలకు అందిన ఫలితాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)**జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల పాటు నిర్వ హించిన కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయ వంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డారు.ప్రజాపాలన కార్యక్రమం కింద శాఖల వారీగా చేపట్టిన పనులు, ప్రజలకు అందించిన సేవలు, పరిష్కరించిన సమస్యలు, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాల అంశాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని అధి కారులను ఆదేశించారు. నివేదికలు కేవలం గణాంకాలకు పరిమితం కాకుండా ప్రజలకు కలిగిన ప్రయోజనాలను స్పష్టంగా ప్రతి బింబించేలా రూపొందించాలని సూచించారు. ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని పేర్కొన్నారు. శాఖల వారీ నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రజలకు మెరుగైన పాలన అందించేదిశగా నిరంతర పర్యవేక్షణతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

**తహసీల్దార్ పి. హనుమంతరావు**



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**యోగతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తహసీల్దార్ పి.హనుమంతరావు అన్నారు .12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని కిడ్డీ స్కూల్ ఆవరణలో యోగ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి. హనుమంతరావు మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, అనేక రకాల వ్యాధులను నివారించు కోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల ఆసక్తి పెంచుకుని దానిని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను కూడా నియంత్రించుకోవచ్చని తెలిపారు. మహిళలు, పురుషులు అందరూ క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగ ఫిట్‌నెస్ సెంటర్ మాస్టర్ ఎం. శంకర్, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, యోగ అభ్యాసకులు రాజు, వి. శ్రీనివాస్, కుమార్ స్వామి, మహిళా యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఐక్యతకు గ్రామం సలాం..

**గంగాపూర్‌లో గుడుంబా, బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామ సభ తీర్మానం**




**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ వెంకటేశం చారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, స్థానిక సమస్యలు, ప్రజల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ సభకు హాజరై గ్రామంలో కొనసాగుతున్న గుడుంబా విక్రయాలు, బెల్ట్ షాపులను తక్షణమే పూర్తిగా నిర్మూలించాలని గట్టిగా డిమాండ్ చేశారు. మద్యం మహమ్మారి కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, యువత పెడదోవ పడుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకవర్గం ముందుకు రావాలని కోరారు. గ్రామ మహిళలు చూపిన చైతన్యం, సామాజిక బాధ్యత, గ్రామ భవిష్యత్తుపై వారి ఆందోళన సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ సంక్షేమం కోసం మహిళలు ఐక్యంగా స్వరం వినిపించడం అభినందనీయమని పలువురు గ్రామ పెద్దలు ప్రశంసించారు. కుటుంబాల శ్రేయస్సు కోసం మహిళలు తీసుకున్న ఈ ముందడుగు సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల డిమాండ్‌పై స్పందించిన సర్పంచ్ వెంకటేశం చారి మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు, గుడుంబా తయారీ, అమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. మహిళల కోరిక మేరకు వీటి నిర్మూలన కోసం కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత ఎక్సైజ్, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో బెల్ట్ షాపులు మూసివేయించేలా గ్రామ సభలో తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు బయలుదేరిన సోనాల గులాబీ దండు



**సోనాల, జూన్ 20 ( ప్రజాజ్యోతి ):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభా కార్యక్రమానికి ఈరోజు సోనాల మండలం నుండి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కదిలాయి. ఇట్టి కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందజ సుధీర్ రెడ్డి తో పాటు యువ నాయకుడు ఇర్ల అఖిలాష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఇందులో మండల నాయకులు, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## రోడ్డు ప్రమాదంలో యువ కార్మికుడు మృతి.

**గోదావరిఖని సమీపంలో జరిగిన ప్రమాదం..**

**చికిత్స పొందుతూ కన్నుమూత**



**మందమర్రి, జూన్ 20( ప్రజాజ్యోతి ):** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ యువ కార్మికుడు శనివారం ఉదయం మృతి చెందాడు.కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మందమర్రి పట్టణంలోని మూడవ జోన్‌కు చెందిన కుంభం రాజు (29) రెండు రోజుల క్రితం గోదావరిఖనికి తన స్నేహితులను కలిసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు.తిరుగు ప్రయాణంలో గోదావరిఖని పరిసర ప్రాంతంలో అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మేకలను తరలిస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం అనంతరం రోడ్డుపై గాయాలతో పడి ఉన్న రాజును పోలీసులు గుర్తించి, వెంటనే మందమర్రిలోని అతని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని రాజును కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడు కాసిపేట గనిలో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.రాజు మృతి వార్త తెలిసిన వెంటనే గనిలోని తోటి ఉద్యోగులు, స్నేహితులు సంతాపం వ్యక్తం చేశారు.అతని నివాస ప్రాంతమైన మూడవ జోన్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. స్థానికులు వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు.ఈ ఘటనపై గోదావరిఖని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన మేకల వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# మహిళా సాధికారత, యువతకు నైపుణ్యాభివృద్ధి

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)**జిల్లాలో మహిళా సాధికారత, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు.తెలంగాణ ప్రభుత్వ చొరవతో మహిళా సాధికార తను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న నూతన 'ఎం ప్లాయబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్' కార్యక్రమం, 'నషా ముక్త్ భారత్ అభియాన్' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ఎంప్లా యబిలిటీ స్కిల్స్ శిక్షణ కార్య క్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే మత్తు పదార్థాల వినియోగ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లో కి తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కి ల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని యువతుల కోసం ప్రత్యేకంగా ఉచిత 'ఎం ప్లాయబిలిటీ స్కిల్స్' శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో నైపుణ్యా భివృద్ధి, ఆర్థిక స్వావలంబన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. 2023, 2024, 2025, 2026 సంవత్స రాల్లో డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 30 సంవత్సరా ల వయస్సు గల యువతులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సాఫ్ట్ స్కిల్స్, ఫ్రంట్ ఎండ్ డెవలప్ మెంట్, ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఫండమెంటల్స్ వంటి అంశాలపై 45 రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ తరగతులు 2026 జూన్ 29 నుంచి స్థానిక టీటీ డీసీ డీఆర్‌డీఏ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రారంభ మవు తాయని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూ న్ 26, అర్హులైన యువతులు వెంటనే దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. మరిన్ని వివరాల కోసం 95027 8643 80 నంబర్‌ను సంప్రదించవచ్చుని, క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించా మని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, ఈగల్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో "నషా ముక్త్ భా రత్ సప్తాహ్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు.నషా ముక్త్ భారత్ అభియాన్, విక సిత్ భారత్‌కి పహచాన్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం, సమాజంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారు లేదా సహాయం అవసరమైన వారు 144 46 టోల్ ఫ్రీ నేషనల్ డీ–అడిక్ష న్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే క్యూఆర్ కోడ్ ద్వారా మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ స్వీకరించడం, "నషా ముక్త్ మిత్ర"గా నమోదు చేసుకోవడం ద్వారా ఈ ఉద్యమంలో భాగ స్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల రహిత సమాజమే అభి వృద్ధి చెందిన భారత నిర్మాణా నికి పునాది అని పేర్కొంటూ, యువత, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ జగదీశ్వర్ రావు, డీడ బ్ల్యూఓ మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నీట్ రీ-పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**నీట్ రీ–పరీక్ష నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో పరీక్షల నిర్వహణ సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక భద్రతా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్) సెక్షన్ 163 (పూర్వపు సెక్షన్ 144) ప్రకారం నిషేధాజ్ఞలను అమలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 21, జూన్, 2026 ఆదివారం ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచిర్యాల జోన్ పరిధిలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు .
ఈ కేంద్రాల్లో ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అలాగే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను జూన్ 21 ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిషేధాజ్ఞలను అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరించారు .

## సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీస్ కమిషనర్ గ్రీవెన్స్ నిర్వహణ



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది శాఖా పరమైన సమస్యల పరిష్కారానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీలు, క్రమశిక్షణా చర్యలు, శాఖాపరమైన సమస్యలు తదితర అంశాలకు సంబంధించి పోలీసు సిబ్బంది నుంచి అందిన దరఖాస్తులను కమిషనర్ స్వయంగా పరిశీలించా రు. సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కమిషనరేట్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. సిబ్బంది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటా మని అన్నారు.

## రైతు వేదికలలో నిర్వహించే విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఏ ఓ అంజిత్ కుమార్



**జన్నారం,జూన్20 (ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని పొనకల్, కలమడుగు, చింతగూడ,దేవుని గూడ మరియు తిమ్మా పూర్ రైతు వేదికలలో ఈ నెల 23 నుండి 30 వరకు 8 రోజుల పాటు నిర్వహించే వి త్తన మేళాలను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని మండ ల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వానాకాలం లో సాగు సీజన్ ను దృష్టిలో ఉంచుకొని జన్నారం మండలంలోని రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక విత్తన మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం బోనస్‌కు ఎంపిక చేసిన ఏడు వరి రకాలైన ఆర్ఎన్ఆర్15048, బిపిటి5204, కే ఎన్ ఎం 1638, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ 44 మరియు కె ఎన్ ఎం 7715 విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన కంపెనీలు, విత్తన డిస్ట్రిబ్యూటర్లు, విత్తన డీలర్లు మరియు ప్రభుత్వ అనుబంధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న డీలర్లు పాల్గొని రైతులకు అవసరమైన సమాచారం అందిస్తారు.విత్తనాల ఎంపిక, సాగు కాలం, దిగుబడి సామర్థ్యం, మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు,విత్తన సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పిస్తారని,రైతులు తమ అవసరాలకు అనుగుణంగా సరైన రకాన్ని ఎంపిక చేసుకునేందుకు ఈ విత్తన మేళాలు ఉపయోగ పడతాయని అన్నారు.కావున జన్నారం మండలంలోని రైతులం దరూ తమకు సమీపంలోని రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై బోనస్ విత్తనాలపై పూర్తి సమాచారం తెలుసు కొని అవసరమైన విత్తనాలను పొందాలని తెలిపారు.

## అక్షర శ్రీకారంతో పాఠశాలలో సందడి

**అర్జుగూడ పాఠశాలలో అక్షరాభ్యాసం**

**ఏడుగురు విద్యార్థులకు పలకల పంపిణీ**



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని అర్జుగూడ ఎంపీపీఎస్‌లో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. కాంప్లెక్స్ హెచ్ఎం నటరాజ్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఉప్రే విజయ్ హాజరై ఒకటో తరగతిలో చేరిన ఏడుగురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం నటరాజ్ సూచించారు. విద్యార్థులకు పూలతో స్వాగతం పలికి, ఉచితంగా పలకలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రశాంత్, జగదీష్, సరస్వతి, సీఆర్పీలు దుర్గం సందీప్, సునీల్ పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఎస్‌బీఐ సమగ్ర పెన్షన్ ప్యాకేజీ కల్పించాలని వినతి



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి)** :కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) ద్వారా పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సమగ్ర పెన్షన్ ప్యాకేజీ అందించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు . ఈ మేరకు కొర్రెముల ఎస్‌బీఐ శాఖ మేనేజర్ శ్రీవర్ణికకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు దశాబ్దాల పాటు దేశ బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రస్తుతం వారి పెన్షన్లు సీఎంపీఎఫ్ఓ ద్వారా ఎస్‌బీఐ ఖాతాల్లో జమ అవుతున్నప్పటికీ, జాతీయ బ్యాంకు అందించే ప్రత్యేక పెన్షనర్ ప్రయోజనాలు వారికి పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ప్రత్యేక కాంప్రిహెన్సివ్ పెన్షన్ ప్యాకేజీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం, తక్కువ ప్రీమియంతో ఆరోగ్య బీమా, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ, బ్యాంకింగ్ సేవలపై సర్వీస్ ఛార్జీల మినహాయింపు, ఉచిత చెక్‌బుక్కు, డెబిట్ కార్డులు, ఎస్ఎంఎస్ అలర్ట్‌లు, తక్కువ వడ్డీతో వ్యక్తిగత రుణాలు, వృద్ధులకు డోర్‌స్టెప్ బ్యాంకింగ్ సేవలు, ప్రత్యేక పెన్షనర్ హెల్ప్‌డెస్క్‌తో పాటు ప్రాధాన్యత సేవలు కల్పించాలని కోరారు. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి ఉన్నతాధికారులకు పంపించి త్వరితగతిన అమలు చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం అమలైతే వేలాది మంది సింగరేణి పెన్షనర్లకు ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, సామాజిక రక్షణ లభిస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కంచె బీరయ్య, రాజ నర్సు, ఏ. ప్రభాకర్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ప్రకాశ్ రావు, ప్రతాప్ సింగ్, సర్జిత్ సింగ్, మీరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

**ఉద్యోగులతో కలిసి యోగా ఆసనాలు వేసిన జీఎం మునిగంటి శ్రీనివాస్**





**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా శనివారం యోగా డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు ఏరియా పరిధిలోని అన్ని గనులు, కార్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు సాధన చేశారు. జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ పాల్గొని ఉద్యోగులతో కలిసి యోగా ఆసనాలు వేశారు. ఫైనాన్స్ విభాగం సీనియర్ అసిస్టెంట్, యోగా శిక్షకులు సాంబయ్య పర్యవేక్షణలో యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది యోగా ఆసనాలు వేస్తూ ఆరోగ్యానికి సంబంధించిన అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం ఒక వ్యాయామ పద్ధతి మాత్రమే కాదని, అది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యతను అందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగా ఒక భాగంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి, ప్రశాంతతకు యోగా ఎంతో ముఖ్యమని తెలిపారు. మన దేశంలో పుట్టి నేడు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్న యోగా సాధన విషయంలో మనం కొంత వెనుకబడటం దురదృష్టకరమన్నారు. జిమ్‌లు, ఇతర ఆధునిక వ్యాయామ పద్ధతుల కంటే యోగా ఎంతో సులభమైనది, విలువైనదని ఆయన తెలిపారు. ఇంట్లోనే ప్రతిరోజూ కొంత సమయం వెచ్చిస్తే మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా యోగా ద్వారా పొందవచ్చన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి యోగా అత్యంత ఉపయోగకరమైన మార్గమని అన్నారు.అనంతరం అందరితో యోగా సాధన చేయించిన ఫైనాన్స్ విభాగం సీనియర్ అసిస్టెంట్, యోగా శిక్షకులు సాంబయ్యను జీఎం మునిగంటి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు, కార్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, ఏఎస్ఓ విజయ్ కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, కమ్యూనికేషన్ ఆఫీసర్ క్రాంతి కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సంక్షేమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం ప్రత్యేక చొరవ

**జీఎం కార్యాలయం ప్రాంగణంలో డ్రైవర్ల రెస్ట్ హాల్ ప్రారంభం**



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** డ్రైవర్ల సంక్షేమం, వారి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించిన డ్రైవర్ల రెస్ట్ హాల్‌ను శనివారం ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల అనంతరం ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన గదిని ప్రారంభించారు. వివిధ విభాగాధిపతుల వాహనాలను నడిపే కాంట్రాక్టు డ్రైవర్లకు ఖాళీ సమయాల్లో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ఈ గదిని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ప్రారంభం అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్ గది లోపల కల్పించిన సౌకర్యాలను స్వయంగా పరిశీలించి, డ్రైవర్ల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నో రోజులుగా తమకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నెరవేరడంతో హైర్ వెహికల్స్ కాంట్రాక్టు డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకున్న జీఎం మునిగంటి శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం: ఆత్రం సుగుణక్క

**యువత హక్కుల కోసం కాంగ్రెస్ దేశవ్యాప్త పోరాటం**

**ప్రశ్నాపత్రాల లీకులతో యువతలో నమ్మకం దెబ్బతింది**

**ఉద్యోగాల హామీల అమలులో బీజేపీ ప్రభుత్వం విఫలం**



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజా జ్యోతి** దేశ యువత భవిష్యత్తుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. శనివారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల రద్దులు, ఉద్యోగ నియామకాలలో జాప్యాల కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే పలు పోటీ పరీక్షల్లో తరచూ అవకతవకలు చోటుచేసుకోవడం వల్ల యువతలో నమ్మకం సన్నగిల్లుతోందని పేర్కొన్నారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆహామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగాల భర్తీపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య, పరిశోధన రంగాలకు మరింత నిధులు కేటాయించి యువతకు మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సుగుణక్క తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, విద్యా రంగంలో సంస్కరణల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దేశ యువత హక్కుల పరిరక్షణ, ఉద్యోగ అవకాశాల పెంపు, నాణ్యమైన విద్య కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తుందని ఆత్రం సుగుణక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు కట్కూర్ భీంరావు, కార్యదర్శి నాంపెల్లి శంకర్, డైరెక్టర్ జక్కన్న, కౌన్సిలర్లు కార్తీక్, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ఇల్లూరి రాము, చిట్ల నారాయణ, షేక్ మహమ్మద్, కాసయ్య, హరికృష్ణ, నైతం భానుచందర్, చరణ్ దాస్, ఉపసర్పంచ్ విలాస్, రాజ్‌కుమార్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎథిక్ అకాడమీలో ఘనంగా "యోగ విత్ డాడ్" కార్యక్రమం

**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో గల ఎథిక్ అకాడమీ -- ది ఎలిమెంటరీ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే సందర్భంగా ముందస్తుగా శనివారం ఉదయం "యోగ విత్ డాడ్" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తండ్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు చేశారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు తండ్రి--పిల్లల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు పాఠశాల ప్రాంగణం సందడి వాతావరణంతో కళకళలాడింది. తండ్రులు, పిల్లలు కలిసి యోగా సాధన చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యులు కలిసి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులు తమ తండ్రులకు స్వయంగా తయారు చేసిన రంగురంగుల ఫాదర్స్ డే శుభాకాంక్షల కార్డులను అందజేసి ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. చిన్నారులు తమ తండ్రుల ప్రేమ, త్యాగాలు, అంకితభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు తండ్రులు కూడా తమ పిల్లలపై ప్రేమను వ్యక్తం చేస్తూ, వారికి నాణ్యమైన సమయాన్ని కేటాయిస్తూ మంచి విలువలను పెంపొందించి ఆదర్శంగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు.



ఈ హృద్యమైన ఘట్టం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తండ్రి పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. పిల్లలకు ధైర్యం, క్రమశిక్షణ, విలువలు, జీవిత లక్ష్యాలను నేర్పించడంలో తండ్రులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతతను, కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యాన్ని కూడా పెంపొందిస్తుందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు బలమైన కుటుంబ బంధాలను నిర్మించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మి రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాణాలు కాపాడితే రూ.25 వేల బహుమతి

**రోడ్డు ప్రమాద బాధితులకు సాయం చేసిన వారే 'రహవీరులు'**



**ఆసిఫాబాద్, జూన్ 20 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమా దాల్లో గాయ పడిన బాధితులకు సకాలంలో సహాయం చేసి ప్రాణాలు కాపాడిన వారిని కేంద్ర ప్రభుత్వం "రహవీర్" లుగా గుర్తించి నగదు బహుమతులు అందజేస్తోందని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, గోల్డెన్ అవర్ (మొదటి 60 నిమిషాలు)లోపు గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలు రక్షించేందుకు సహకరించిన వ్యక్తిని రహవీర్‌గా గుర్తిస్తారని పేర్కొన్నారు.రహవీర్ పథకం కింద ప్రతి అర్హుడికి రూ.25 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎంపికయ్యే ఉత్తమ 10 మంది రహవీర్లకు రూ.1 లక్ష చొప్పున జాతీయ అవార్డు ప్రదానం చేస్తారని వెల్లడించారు. రోడ్డు ప్రమాద బాధితులను రక్షించేందుకు ముందుకు వచ్చే వారికి ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు మానవతా దృక్పథంతో స్పందించి ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించి ప్రాణాలను కాపాడాలని ఆమె కోరారు.

## ఉత్తమ వ్యాఖ్యాత సత్కారాన్ని అందుకున్న మంచిర్యాల వాసి భూపతి నారాయణ రావు




**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు భూపతి నారాయణ రావు తన ప్రతిభతో మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందారు. హైదరాబాద్ లోని త్యాగరాజ గానసభ ఆడిటోరియంలో నిర్వహించిన రాధికా సప్తస్వర రాగవర్షిణి వారి సంగీత విభావరి కార్యక్రమంలో వ్యాఖ్యాతగా వ్యవహరించి తన వాక్చాతుర్యంతో, సమయోచిత వ్యాఖ్యానంతో ప్రేక్షకులను ఆకట్టుకుని పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు, లఘు చిత్ర నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధించిన డాక్టర్ పి.సి. ఆదిత్య చేతుల మీదుగా భూపతి నారాయణ రావుకు ఉత్తమ వ్యాఖ్యాత సత్కారం పొందారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ విశ్వనాథ్ మద్దిభట్ల, సంఘ సంస్కర్త కళా వెంకట్రావు తదితర ప్రముఖులు పాల్గొని ఆయనను అభినందించారు. మంచిర్యాల కు చెందిన భూపతి నారాయణ రావు హైదరాబాద్ లో వ్యాఖ్యాతగా, గాయకుడిగా తన ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతుండటం పట్ల మంచిర్యాల వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ భూపతి నారాయణ రావు కు అభినందనలు తెలిపారు.

# ఆదర్శ వివాహ వేడుకలో " పర్యావరణ పరిరక్షణ" పై అవగాహన

## ప్రకృతిమిత్ర ఆధ్వర్యంలో సహజ పదార్థాల ప్రదర్శన

## రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ బుద్ధభవన్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రాజ్యాంగబద్ధమైన ఆదర్శ వివాహ వేడుకలో పర్యావరణ పరిరక్షణపై "ప్రకృతిమిత్ర" పర్యావరణ స్వచ్ఛంద సంస్థ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. పెళ్లికూతురు తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు నిరాడంబరంగా, సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశంతో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతిమిత్ర సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన వివిధ కళాకృతులు, విత్తన బంతులు, మట్టి, వెదురు, బట్ట, గడ్డి వంటి సహజ వనరులతో రూపొందించిన వస్తువులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ వినియోగానికి బదులుగా ప్రకృతి అనుకూల పదార్థాలను ఉపయోగించడం ద్వారా నేల,గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ బుద్ధభవన్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని ప్రదర్శనలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రకృతిమిత్ర సంస్థ వ్యవస్థాపకుడు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న విపత్కర పర్యావరణ, వాతావరణ పరిస్థితులను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతి మిత్రులుగా మారాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి పర్యావరణ హిత జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి మల్లెపల్లి లక్ష్మయ్యకు, ఆదర్శ వివాహం చేసుకున్న నూతన దంపతులకు పచ్చని మొక్కలు, ప్రకృతిమిత్ర కళాకృతులను బహుకరించారు. సంస్థ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ప్రకృతిమిత్ర వ్యవస్థాపకుడు యోగేశ్వర్ బృందాన్ని ముఖ్య అతిథి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం మునిగంటి శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం ఎం.ఎస్. సత్యనారాయణ గోసిక మల్లేష్, నాగేశ్వర్, కొండు జనార్ధన్, రజిత, రాజేంద్రప్రసాద్, బి. రాజశేఖర్, తొగరు సుధాకర్, యుగంధర్, ప్రకృతి ప్రేమికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యం సింగరేణి సంస్థకు నష్టం

## సింగరేణి అవినీతి అక్రమాల్లో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు వాటాలు

## మాజీ ఎమ్మెల్సీ కవిత సింగరేణిలో పర్యటన రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం

## సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):**రాజకీయ జోక్యం సింగరేణి సంస్థకు నష్టం అని, సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నిధుల గోల్‌మాల వ్యవహారాల్లో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల నాయకులకు కూడా వాటాలు ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై బీజేపీ నాయకులు మాట్లాడడం విచారకరమని ఆయన అన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి ఉన్న నేపథ్యంలో, ఆయన తలచుకుంటే సింగరేణిలో జరుగుతున్న వ్యవహారాలపై ఎలాంటి విచారణకైనా ఆదేశాలు ఇవ్వవచ్చని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఓసీపీల వద్దకు వెళ్లి ఆందోళనలు నిర్వహించడం ద్వారా కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని రాజారెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కవిత రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా సింగరేణిలో పర్యటిస్తూ యాజమాన్యంపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. యాజమాన్యంతో లాలూచీ విధానాలు అవలంబిస్తూ బదిలీల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, అధికారులు కూడా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ఏఐటీయూసీకి చిత్తశుద్ధి లేదని, యాజమాన్యంతో లోపాయకారి అవగాహనతోనే సమ్మె నోటీసు ఇచ్చిందని విమర్శించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, పేరుక సదానందం, నరెడ్ల వెంకట్ రెడ్డి, ఆర్జీ-1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, అంబాల శ్రీనివాస్, అలవల సంజీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయాలు ఆపాలని గ్రామసభలో డిమాండ్

## మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు: సర్పంచ్

## ఎక్సైజ్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని తీర్మానం



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ రెబ్బేన మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ వెంకటేశం చారి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు గ్రామంలో యథేచ్ఛగా సాగుతున్న గుడుంబా విక్రయాలు, బెల్ట్ షాపులను వెంటనే నిర్మూలించాలని డిమాండ్ చేశారు. మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతున్నాయని, యువత వ్యసనాలకు బానిసై భవిష్యత్తును పాడుచేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంగాపూర్‌ను మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. మహిళల విజ్ఞప్తిపై సర్పంచ్ వెంకటేశం చారి స్పందిస్తూ, గుడుంబా తయారీ, విక్రయాలు, బెల్ట్ షాపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అక్రమ మద్యం నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్సైజ్, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లి బెల్ట్ షాపులు మూసివేయించేలా గ్రామసభలో తీర్మానించామని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఇస్తారి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# బడిబాటలో అడ్మిషన్లు పెంచాలి



**దండేపల్లి, జూన్ 20(ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదును 5 నుంచి 10 శాతం వరకు పెంచాలని మండల విద్యాధికారి మంత్రి రాజు పిలుపునిచ్చారు. శనివారం దండేపల్లి ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని హెడ్‌మాస్టర్లతో 'బడిబాట', అడ్మిషన్ల పెంపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎస్ నగేష్.. 'యుడైస్ ప్లస్' ఆన్‌లైన్ పోర్టల్‌లో ఒకటో తరగతి విద్యార్థుల వివరాల నమోదు, ఐదో తరగతి పూర్తయిన వారిని ఆరో తరగతిలోకి చేర్చుకునే ప్రక్రియపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేశ్వరరావు, నరేందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, సీఆర్‌పీలు, హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోంది**
**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా దగా చేస్తోందని, రైతాంగ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంచిర్యాలలోని ఎల్ఐసీ కాలనీలోని తన నివాసంలో ఆయన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా మాజీ వైస్ ప్రెసిడెంట్ పెట్టెం లక్ష్మణ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి రైతుబంధు, రైతు బీమా, గోదాముల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రైతు దేశానికి వెన్నుముక అని చెప్పుకునే ప్రభుత్వం అదే రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి మాత్రమే వరి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం చేతగాని పాలన సాగిస్తోందని, ప్రభుత్వానికి పాలన ఎలా చేయాలో కూడా తెలియడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోని సందర్భాల్లో కేసీఆర్ నాయకత్వంలో తాము ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేసి రైతుల సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. రైతులు పండించిన ఒక్క గింజ కూడా మిగలకుండా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలిచామని అన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో, ఇతర కారణాలు చూపిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయకుండా, మొక్కలు కొనకుండా రైతులను నానా రకాలుగా ఇబ్బందులు పెట్టారని అన్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోయారని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలోనే సుమారు 1 లక్షా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి దాదాపు రూ.20 కోట్ల మేర రైతులు నష్టపోయారని ఆయన వివరించారు. తరుగు, రవాణా వ్యయాల వల్ల కూడా రైతులకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించిన దివాకర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా కోసం రూ.449 కోట్ల ప్రీమియం చెల్లించడం జరిగిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతు మరణించిన సందర్భంలో కుటుంబానికి అందే రూ.5 లక్షల బీమా సాయం కూడా రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంట వరి అయినా, జొన్న అయినా, ఇతర పంటలైనా కేంద్రంతో సంబంధం ఉందా లేదా అన్నది తమకు సంబంధం లేదని, రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయాలని, అవసరమైతే రాష్ట్ర బడ్జెట్ ద్వారా నిధులు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని దివాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన సీఐఎస్ఎఫ్ ఏఎస్ఐ కుటుంబానికి రూ.1.10 కోట్ల బీమా సాయం



**జైపూర్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ)లో విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సీఐఎస్ఎఫ్ ఏఎస్ఐ నరహరిసెట్టి అర్జున సారధి కుటుంబానికి భారతీయ స్టేట్ బ్యాంక్ రూ.1.10 కోట్ల బీమా పరిహారాన్ని శనివారం అందజేసింది. మృతుడి భార్య గంగాభవానికి ఈ మొత్తాన్ని అప్పగించారు. బ్యాంకు జీత ఖాతాదారుల కోసం అమలు చేస్తున్న బీమా పథకాల కింద ఈ సాయం మంజూరైంది. ప్రమాదం జరిగిన నెల రోజుల్లోనే బీమా దావాను పరిష్కరించి పరిహారం అందించడం విశేషమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపిలో ఘనంగా యోగా దినోత్సవం



**జైపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మాస్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం ఎం. మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హార్ట్‌ఫుల్‌నెస్ యోగా ట్రైనర్ జి. సత్యం ఉద్యోగులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామం చేయించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, పవర్ మెక్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవం



**దండేపల్లి, జూన్ 20(ప్రజాజ్యోతి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు యోగాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. యోగాను మన నిజ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, దీని ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో పలు రకాల యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారం, ఆత్మగౌరవం, వాటా మా నినాదం :

**మహేష్ వర్మ జులై 5న రాజ్యాధికార సమరభేరి విజయవంతం చేయాలియువత రాజకీయాల్లోకి రావాలి.. మార్పుకు పునాది వేయాలి**
**తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ**



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల నాయకులు దెబ్బెట శంకర్ అధ్యక్షతన, తగరం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై టీఆర్పీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులై 5వ తేదీన తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారం, ఆత్మగౌరవం, వాటా అనే నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతోందని, రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని మహేష్ వర్మ పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. బహుజనుల జీవితాల్లో మార్పు రావాలంటే అధికారంలో భాగస్వామ్యం అవసరమని అన్నారు. అప్పుడే ఎవరెంతో వారికంత వాటా దక్కుతుందని స్పష్టం చేశారు. జులై 5వ తేదీ చరిత్రలో నిలిచిపోయే రోజుగా మారుతుందని, బహుజనుల ఐక్యతకు, సామాజిక తెలంగాణ నిర్మాణానికి పునాది వేసే రోజుగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే బహుజనులు ఒక్కటవుతున్నారని, ఇక అధికారం సాధించడమే మిగిలిందని అన్నారు. పరాయి పార్టీ జెండాలను పక్కన పెట్టి ఆత్మగౌరవ పార్టీ అయిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను చేత పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రావాలని, మార్పుకు యువతే పునాది కావాలని మహేష్ వర్మ అన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు టీఆర్పీ పార్టీలో చేరగా వారికి మహేష్ వర్మ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మహమ్మద్ లతీఫ్, జిల్లా నాయకులు పడాల శివతేజ, బూర రవీందర్, బొంగోని విద్యాసాగర్, భీమిని రమేష్, ఆసంపెల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


# సిర్పూర్ (టి) లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ తోపాటు

నూతనంగా బాధ్యతలు.చేపట్టిన సిర్పూర్ (టి) ఎంపీడీఓ కోటప్రసాద్ కు శాలువా తో ఘనంగా సన్మానిం చిన సత్కరించిన సిర్పూర్(టి) మండల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లు:బి











**జూన్ 20, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ చింతల మానేపల్లి మండలానికి బదిలీపై వెళ్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సత్యనారాయణ తోపాటు సిర్పూర్(టి) కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ కోట ప్రసాద్ కు సిర్పూర్ (టి)మండల పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు,నాయకులు కార్యాలయాల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.సర్పంచులు మాట్లాడుతూ.. ప్రతి అధికారికి బదిలీ సహజమని అన్నారు. ఎక్కడ ఉన్నా పారదర్శ కతతో జవాబుదారి తనం తో విధులు నిర్వహించా లని కాంక్షించారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్ధంగా సేవలు అందించాలని కాంక్షించా రు. ప్రభుత్వ కార్యాలయ ల్లో అధికారులు సమయం పాలన పాటించాలని సూచించారు. సిర్పూర్ (టి) నుండి ఇంతలా మానేపల్లికి బదిలీ బదిలీ అయి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ పి సత్యనారాయణకు, చింతల మానేపల్లి పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. సిర్పూర్ (టి)మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ కౌటాల మండలం ఎంపీడీఓ గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పిసిఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సిర్పూర్(టి) ఎంపీడీఓ సత్యనారాయణ డిప్యూటేషన్ క్యాన్సల్ చేస్తూ రెగ్యులర్ పోస్టింగ్ ఉన్న చింతల మానేపల్లి మండలఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిం చారు. సిర్పూర్(టి) లో డిప్యూటేషన్ పై వచ్చి ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న పదవి కాలంలో సహకరించిన అధికారులకు ప్రజా ప్రతి నిధులకు,నాయకులకు, సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు,వార్డ్ మెంబర్లకు, ఉపాధి హామీ సిబ్బందికి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి, జర్నలిస్టులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చింతల మానేపల్లి మండల ఎంపీడీఓ,పి. సత్యనారాయణ

# ఓటరు జాబితా సవరణపై అవగాహన పెంచుకోవాలి



బీఎల్ఓ యాప్, ఎన్యుమరేషన్ ఫారంపై శిక్షణ: కలెక్టర్ హరిత

పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ



**కేరమేరి జూన్ 20 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారం, బీఎల్ఓ యాప్‌లపై బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్‌వైజర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. శనివారం కెరమెరి మండలం కేస్లాగూడ రైతు వేదికలో 2026 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి వాలంటీర్ల సహకారంతో ఎన్యుమరేషన్ ఫారంలో అవసరమైన వివరాలు నమోదు చేయాలన్నారు. మ్యాపింగ్ అయిన, కానీ వారి వివరాలను ఫారంలో నమోదు చేయాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేలా దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు ఎన్యుమరేషన్ ఫారాలను అవసరమైన పత్రాలతో తిరిగి సేకరించి బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలన్నారు. అనంతరం బీఎల్‌ఓలకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వార్డులు, వైద్యులు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు .కార్యక్రమంలో కెరమెరి, వాంకిడి మండలాల తహసీల్దార్లు, బీఎల్‌ఓలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## చెరువు భూమి కబ్జాకు యత్నం

అడ్డుకున్న గ్రామస్తులు...



**జన్నారం,జూన్20(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామ శివారులోని ఊర చెరువుకు ఆనుకుని పట్టా భూమి కలిగిన వ్యక్తి శనివారం సాయంత్రం ప్రోక్లిన్ తో చెరువులో తవ్వకాలు చెపట్టాడు. విషయం తెలియగానే చుట్టు పక్కల వారు అడ్డుకోవడంతో వెంటనే తవ్వాకాలను నిలిపివేసి ప్రోక్లిన్ ను బయటకు తీసుకెళ్లిపోయారు.అప్పటికే సుమారు అర ఎకరం వరకు చెరువులో మట్టిని తవ్వి తన పొలంలో వేసుకున్నారు. విషయం తెలియగానే రెవెన్యూ సిబ్బంది చెరువు వద్దకు చేరుకోని విచారణ చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది రాకను గమనించి ప్రోక్లిన్ కు తాళాలు వేసి డ్రైవర్ పారిపోయారు.ఈ విషయంపై ఇరిగేషన్ డీఈ వెంకటేశ్ ను సంప్రదించగా చెరువులో పట్టాలున్నప్పటికి ఎలాంటి తవ్వకాలు చేపట్టకూడదని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కెరమెరిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ఆరోగ్య మంత్రికి మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ వినతి

హెల్త్ అసిస్టెంట్ ఖాళీల భర్తీకి విజ్ఞప్తి



**కేరమేరి జూన్ 20 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రంలో కిడ్నీ రోగుల సౌకర్యార్థం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి అధికారిక నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పురుష హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యను రాష్ట్ర హెల్త్ కమిషనర్ క్రిస్టియనా చోగ్తూ దృష్టికి ఫార్వర్డ్ చేశారు

# సింగరేణిలో అత్యంత పకడ్బందీగా బొగ్గు రవాణా వ్యవస్థ




ప్రతి టన్ను బొగ్గుపై పటిష్ట పర్యవేక్షణ -- ఆధునిక సాంకేతికతతో పారదర్శక నిర్వహణ

: సింగరేణి యాజమాన్యం ముఖ్య ప్రకటన

**మంచిర్యాల, 20,జూన్ ( ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బొగ్గు రవాణా వ్యవస్థ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా కొనసాగుతోందని సింగరేణి యాజమాన్యం శనివారం ఒక ముఖ్యమైన ప్రకటనలో తెలిపింది. ఇటీవల సింగరేణిలో బొగ్గు మాయమైందని, భారీ స్థాయిలో బొగ్గు చోరీలు జరిగాయని వస్తున్న ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని స్పష్టం చేసింది. ఇటువంటి ఆరోపణలు సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. 137 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా నిలుస్తూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని యాజమాన్యం తెలిపింది. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుని వద్దకు చేరే వరకు ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్‌లైన్ రికార్డింగ్ వ్యవస్థలు అమల్లో ఉన్నాయని పేర్కొంది. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా అవుతోందని తెలిపింది. హైదరాబాద్‌లోని మార్కెటింగ్ విభాగం ద్వారా ఎస్ఏపీ ఆధారిత వ్యవస్థలో బొగ్గు కేటాయింపులు జరుగుతాయని, ఏ వినియోగదారుడు ఏ గని నుంచి ఎంత పరిమాణంలో, ఎప్పుడు బొగ్గు స్వీకరించాలో ముందుగానే డిజిటల్ విధానంలో నిర్ణయిస్తామని వివరించింది. రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణాలో వాహనాలు గని లేదా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌కు చేరిన వెంటనే ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌ల ద్వారా ఖాళీ వాహనాల బరువును నమోదు చేసి, వాహన నంబర్, వినియోగదారుడి వివరాలను ఎస్ఏపీ వ్యవస్థలో నమోదు చేస్తారని తెలిపింది. అనంతరం నిర్దేశిత పరిమాణంలో బొగ్గు లోడింగ్ నిర్వహించి, ఆ తర్వాత ఆర్ఎఫ్ఐడీ ఆధారిత బూమ్ బ్యారియర్లతో కూడిన వెయిబ్రిడ్జ్‌ల వద్ద మళ్లీ తూకం వేస్తారని వివరించింది. కేటాయించిన పరిమాణానికి అనుగుణంగా బొగ్గు లోడ్ అయిన తర్వాత మాత్రమే కంప్యూటర్ ద్వారా రూపొందించిన అధికారిక వే బిల్ జారీ చేసి వాహనాన్ని విడుదల చేస్తామని పేర్కొంది. వాహనం బయలుదేరిన వెంటనే ఆ సమాచారం వినియోగదారునికి, మార్కెటింగ్ విభాగానికి, సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా చేరుతుందని తెలిపింది. బొగ్గు రవాణా చేసే అన్ని వాహనాలకు జీపీఎస్, జీపీఆర్ఎస్ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థ అమల్లో ఉందని, వాహనం ఎక్కడ ఉంది, ఏ మార్గంలో వెళ్తోంది, ఎక్కడ ఆగింది, గమ్యస్థానానికి చేరిందా వంటి వివరాలు రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. జియోఫెన్సింగ్ సాంకేతికత కారణంగా వాహనం నిర్దేశిత మార్గం నుంచి మళ్లితే సంబంధిత గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి, సెక్యూరిటీ అధికారులకు వెంటనే హెచ్చరికలు అందుతాయని యాజమాన్యం వెల్లడించింది. గనులు, వెయిబ్రిడ్జ్‌లు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, ఎంట్రీ–ఎగ్జిట్ గేట్లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డుల వద్ద ఆర్ఎఫ్ఐడీ ఆధారిత బూమ్ బ్యారియర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. వందలాది సీసీ కెమెరాలు 24 గంటలూ పనిచేస్తూ ప్రతి కదలికను రికార్డు చేస్తున్నాయని పేర్కొంది. సింగరేణిలోని అన్ని వెయిబ్రిడ్జ్‌లు కోల్‌నెట్ డిజిటల్ వ్యవస్థకు అనుసంధానించబడ్డాయని, ప్రతి లారీ, ప్రతి వ్యాగన్ బరువు ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని వివరించింది. లోడింగ్ సమయంలో నమోదైన బరువు, అన్‌లోడింగ్ సమయంలో నమోదయ్యే బరువుతో సరిపోల్చుతామని, ఏవైనా వ్యత్యాసాలు ఉంటే సంబంధిత రవాణా కాంట్రాక్టర్ల నుంచి నష్టపరిహారం వసూలు చేస్తామని తెలిపింది. అన్ని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి భౌతిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, హోలోగ్రామ్ కలిగిన అధికారిక చలానాలు వినియోగిస్తున్నామని పేర్కొంది. రైల్వే మార్గం ద్వారా బొగ్గు రవాణాలో ఫ్యూయల్ సప్లై ఒప్పందాల ప్రకారం విద్యుత్ కేంద్రాలు, ఇతర భారీ వినియోగదారులకు బొగ్గు సరఫరా జరుగుతోందని తెలిపింది. రైల్వే వ్యాగన్లకు నిర్దిష్ట పరిమాణంలో బొగ్గు లోడింగ్ జరుగుతుందని, మొత్తం ప్రక్రియ ఎస్ఏపీ ఆధారంగా నిర్వహించ బడుతుందని పేర్కొంది. లోడింగ్ పూర్తయిన వెంటనే వినియోగదారులకు డిజిటల్ సమాచారం అందుతుందని, అనంతరం వ్యాగన్లు బొగ్గును గమ్యస్థానాలకు తరలిస్తా యని తెలిపింది. ప్రతి రోజూ సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఆకస్మిక తనిఖీలు, చెక్‌పోస్టులు, స్టాక్ యార్డులు, రవాణా మార్గాలపై సర్ప్రైజ్ తనిఖీలు నిర్వహిస్తున్నాయని యాజమాన్యం వెల్లడించింది. బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుని వరకు ప్రతి టన్ను బొగ్గు ఆర్ఎఫ్ఐడీ, జీపీఎస్, సీసీ కెమెరాలు, కోల్‌నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌లు, సింగరేణి సెక్యూరిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్‌ఫోర్స్ వంటి బహుళస్థాయి భద్రతా వ్యవస్థల పర్యవేక్షణలోనే నిర్వహించబడుతోందని యాజమాన్యం స్పష్టం చేసింది. బొగ్గు మాయమ వడం లేదా చోరీలు జరిగాయనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని సింగరేణి యాజమాన్యం వివరించింది.

## కెరమెరిలో మురుగు కాలువల పూడికతీత

జేసీబీతో పనులు చేయించిన సర్పంచ్ ఆనందరావు

వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు



**కెరమెరి, జూన్ 20 ప్రజా జ్యోతి** వర్షాకాలం దృష్ట్యా మురుగునీటి సమస్యలు తలెత్తకుండా కెరమెరి గ్రామపంచాయతీలో డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టారు. శనివారం సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆధ్వర్యంలో చందు గూడ ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీల్లో జేసీబీతో పూడిక తీయించారు. చెత్తాచెదారం తొలగించి, నూతన మట్టి కాలువలు తీయించారు. ప్రధాన వీధులు, కాలనీల్లో పేరుకుపోయిన మురుగును పారిశుద్ధ్య కార్మికులతో తొలగిస్తున్నారు. సర్పంచ్ స్వయంగా పనులను పరిశీలిస్తూ నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో పరిశు భ్ర వాతావరణం కోసం ప్రతి వార్డులో శుభ్రత కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, డ్రైనేజీల్లో చెత్త వేయవద్దని సర్పంచ్ ప్రజలను కోరారు.

## విధులకు డుమ్మా కొట్టిన వైద్యులకు షోకాజ్ నోటీసులు

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్ హరిత

సమయపాలన పాటించాలని ఆదేశం

**కెరమెరి, జూన్ 20 ప్రజా జ్యోతి** విధులకు గైర్హాజరైన వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. శనివారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ క్రమంలో పలువురు వైద్యులు విధులకు గైర్హాజరవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీల ఏర్పాటు



**జైపూర్, జూన్ 20 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామపంచా యతీలో శనివారం గ్రామసభ నిర్వహించి జి పి పి ఎఫ్ టి, జిపి సి సి, కమిటీల ఏర్పాటుకు గ్రామస్థుల ఆమోదం పొందారు. సర్పంచ్ పులి రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. మండల పంచాయతీ అధికారి బాపూరావు మాట్లాడుతూ నాణ్యమైన జీపీడీపీ తయారీకి ఎంపికైన గ్రామాల్లో రామారా వుపేట ఒకటని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి డి. రజిత 4-బిన్ విధానంపై అవగాహన కల్పించి గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. కమిటీల ఏర్పాటుకు గ్రామస్థుల ఆమోదం తీసుకొని సమావేశాన్ని ముగించారు.

# బాధితుల పట్ల మానవత్వంతో స్పందించాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

భరోసా కేంద్రాల సేవల బలోపేతానికి సమన్వయ సమావేశం

**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** మహిళలు, పిల్లలపై హింస, వేధింపులు, దుర్వినియోగానికి గురైన బాధితులకు సమగ్ర రక్షణ, సహాయం, పునరావాసం, న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు భరోసా కేంద్రాల సేవలను బలోపేతం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత విభాగం (డబ్ల్యూఎస్‌డబ్ల్యూఎస్)--భరోసా పీఎంయూ ఆదేశాల మేరకు కమిషనరేట్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా–శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవల సంస్థలు, బాలల సంరక్షణ విభాగాలు, చైల్డ్ హెల్ప్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, ఇతర భాగస్వామ్య శాఖల అధికారులతో సమన్వయ సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాధిత మహిళలు, చిన్నారులకు తక్షణ సహాయం అందించడంతో పాటు కౌన్సెలింగ్, వైద్య సేవలు, న్యాయ సహాయం, పునరావాసం, సంక్షేమ సేవలను ఒకే వేదికపై అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ సేవలు మరింత ప్రభావవంతంగా అమలు కావాలంటే అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని అన్నారు. బాధితులతో సానుభూతి, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, కేవలం చట్టపరమైన అంశాలకు మాత్రమే పరిమితం కాకుండా వారికి భరోసా కల్పించే విధంగా స్పందించాలని సూచించారు. బాధితుల సమస్యలపై తక్షణ స్పందన అత్యంత అవసరమని, ఆలస్యం కారణంగా 'గోల్డెన్ అవర్' కోల్పోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యుల సహకారం లేకపోయినా చట్టపరమైన, మానసిక



సహాయం అందించేందుకు అధికారులు ముందుండాలని సూచించారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసుల నమోదు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, ముందుగా కేసు నమోదు చేసి అనంతరం దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రిఫరల్ వ్యవస్థ బలోపేతం, కేసుల దర్యాప్తు వేగవంతం, నాణ్యమైన కౌన్సెలింగ్ సేవలు, బాలల రక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమాచార మార్పిడి, పరస్పర సహకారం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, షీ టీమ్ ఎస్ఐలు హైమా, ఉషారాణి, శైలజ, పోక్సో కేసుల ప్రత్యేక ప్రజాప్రతినిధి న్యాయవాది రాంభావు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉపాధి పని స్థలాల వద్ద సౌకర్యాలు కల్పించాలి. . .



**తాండూర్ : జూన్20** ఉపాధి హామీ పనులు నిర్వహించే స్థలాల వద్ద కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ ( ఐఎఫ్ఐ ) మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారం డిమాండ్ చేశారు. మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశాల వద్దకు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ యూనియన్ నాయకులు శనివారం వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు ఐ టెస్ట్ పేరు, ఆన్లైన్ విధానంతో ఉపాధి పథకాన్ని నీరు గార్చే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. పని స్థలాల్లో సిగ్నల్ సరిగా లేకపోవడంతో కూలీల ఫోటోలు తీయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వివిజి రాంజీ పథకం చట్టాన్ని తీసుకురావడంతో ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఉపాధి కూలీలకు నష్టం జరిగే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం భాగ్య, దాగం సుమ, డి స్వప్న, ఎం రాజేశం, మంగ, జంశెట్టి రవీందర్, దుర్గం సంగీత, లింగాల లక్ష్మి, రాజమ్మ, ఇప్ప రేవతి, సురుపత్తుల నందు, మోత్కుల రమేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## "నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి

గంబిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ .....ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధి లో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారునేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

## ఖానామెట్ భూమిపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

## స్పష్టత ఇచ్చిన డి. సురేష్ బాబు లీగల్ టీమ్

హైదరాబాద్‌లోని ఖానామెట్ గ్రామంలో ఉన్న ఒక భూమికి సంబంధించి ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. సురేష్ బాబు న్యాయ బృందం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు వారు ఒక అధికారిక పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ, సదరు ఆస్తిపై తమకున్న చట్టబద్ధమైన హక్కుల గురించి స్పష్టమైన వివరణ ఇచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆ తప్పుడు సమాచారాన్ని ఏమాత్రం నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఖానామెట్ గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 41/9 లో ఉన్న ఐదు ఎకరాల భూమికి డి. సురేష్ బాబు , ఇతరులు మాత్రమే పూర్తి స్థాయి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారని లీగల్ టీమ్ ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. 1996వ సంవత్సరం నుండి ఈ భూమి ఎటువంటి వివాదాలు లేకుండా నిరంతరాయంగా, ప్రశాంతంగా తమ చట్టబద్ధమైన స్వాధీనంలోనే ఉందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, 2002వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్.ఓ.ఆర్) జారీ చేసిందని, అప్పటినుంచే ఈ భూమిని తమ పేర్లపై మ్యూటేషన్ చేయడం ద్వారా తమ యాజమాన్యాన్ని, స్వాధీనాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ధృవీకరించిందని వారు గుర్తుచేశారు. ఈ ఐదెకరాల ఆస్తిపై సురేష్ బాబు , ఇతరులకు తప్ప, మరే ఇతర వ్యక్తికీ ఎలాంటి చట్టబద్ధమైన హక్కు, యాజమాన్యం లేదా ఆసక్తి లేదని న్యాయ బృందం తేల్చిచెప్పింది. తమ యాజమాన్యాన్ని, స్థల స్వాధీనాన్ని నిర్ధారించేందుకు అవసరమైన అన్ని రకాల పక్కా రెవెన్యూ రికార్డులు, మ్యూటేషన్ నమోదు పత్రాలు , కోర్టు ఉత్తర్వులు తమ వద్ద భద్రంగా ఉన్నాయని వారు తెలిపారు. ఆస్తి యాజమాన్యం లేదా స్వాధీనం గురించి ఎవరైనా వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే, దానికి ఎలాంటి చట్టపరమైన ఆధారం లేదని వారు కొట్టిపారేశారు.

## జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఫస్ట్ అడిషనల్ జడ్జిని కలిసిన డీసీపీ భాస్కర్



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాలలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ శనివారం ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎల్. శ్రీనివాస్ నాయక్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అవగాహన, సామరస్యపూర్వక చర్చల ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు .ప్రజలు లోక్ అదాలత్ ద్వారా లభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సత్వరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే న్యాయవ్యవస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు చేపడుతున్న చర్యలు, లోక్ అదాలత్ ప్రాముఖ్యత తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అధికారులు జడ్జితో సమావేశమై న్యాయపరమైన అంశాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల టౌన్ సీఐ ప్రమోద్‌రావు, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.